యేసుక్రీస్తు అందరికీ ప్రభువు అపొ॥కా॥


CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

e-mail: christavanaadu@yahoo.co.in

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 1 | సంచిక : 11 | ఎడిటర్ : **వై. కనకరాజు** | 2007 జనవరి 16-31 | పేజీలు : 8 | వెల : రూ. 5/-




# సర్వోన్నతుడు

సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియైయున్నాడనియు, తానెవనికి దానినను గ్రహింప నిశ్చయించునో వానికి అనుగ్రహించుననియు నీవు తెలిసికొనువరకు.... (దాని 4:26)

ప్రియులారా! ప్రపంచవ్యాప్తంగా ఆయా సమయాలను బట్టి పరిపాలకులను ఎన్నుకొనుటకు ఎన్నికలు నిర్వహించు ప్రక్రియ మనకు తెలిసిందే! ఎన్నికలప్పుడు ప్రజల నెత్తిన ఎన్నెన్ని వాగ్దానాలు కుమ్మరించబడతాయో మనకు తెలియంది కాదు. అసాధ్యమైనవి కూడా అనుకోని పరిస్థితులలో చేస్తామని చెప్తారు. ఏదైతేనేం ఎన్నికలు ముగిసి ఒకరు గెలుపొందుతారు. అలా గెలిచిన వారిలో కొందరు తమ తరము వారికి మంచి చేసిన వారున్నారు. మరికొందరు తమ సొంతవారికి మంచి చేయువారుండవచ్చు. ఇంకొందరు ఎవరికి ఏమీ చేయక తమ కుటుంబాన్నే చూసుకుంటారనే పేరు పొందిన వారిగా ప్రసిద్ధిచెందువారిగా గుర్తింపబడతారు. ఎవరెలా వున్నా, ఎవరేమనుకున్నా ఎన్నికైనవారు దేవుని చిత్తప్రకారమే ఎన్నికైనారని బైబిలు చదువువారు సులువుగా ఆకళింపు చేసుకోగలరు. దేవునికి సర్వసృష్టి పైనను అధికారముందంటే ఆస్తికులకు (దేవుని నమ్మువారు) ఎటువంటి ఆక్షేపణ ఉండదు. దేవుడే మానవుల రాజ్యంపైన అధికారని, ఆయన ఎవనికి ఇస్తే వారికే అధికారం ఉంటుందని పైనున్న లేఖనభాగం స్పష్టం చేస్తుంది. దేవుడే అలా ఏర్పాటుచేస్తే కొందరు నాయకులు అక్రమాలకు పాల్పడుదురెందుకని అనుమానం రావడం సహజం. ఎన్నికలప్పుడు వారు గెలవక ముందు హృదయంలో యదార్థత కలిగివుంటారు. ప్రజలకేమైనా చేయాలి అనే మంచి ఆలోచనలే కలిగి వుంటారనే విషయం సత్యదూరం కాదు. ప్రచారం మొదలైనప్పటి నుండి గెలుచువరకు అందరిని కలుపుకుంటూ పోతారు. అందరివాడనని ప్రకటించుకుంటారు. గెలిచిన తరువాత వారి అసలు స్వరూపాలు బయలుపడ్డాయి. దేవునికి ఇవన్నియును తెలియును. ఆయన అంతరంగములనెరిగినవాడు. వీరు అలాంటివారని తెలిసినా దేవుడు ఎందుకు గెలిచినట్లు చేస్తాడు అనే సందేహం రావచ్చు. దేవునికి అందరూ పిల్లలే కనుక ప్రేమ చూపుచూ వారు మారాలని, మారి తన నామానికి ఘనత తేవాలని అవకాశం ఇస్తాడు. పిల్లలు చెడుతుంటే ఏ తండ్రీ చంపడు. బాగు చేయుటకు ప్రయత్నిస్తూనే ఉంటాడు. తండ్రియైన దేవుని ప్రేమ మరెంత ఉన్నతమైనది. మనల్ని స్వతంత్రులనుగా దేవుడు చేశాడు గనుక మన ఇష్టానికి విడిచిపెట్టాడు. ఆయన స్వరూపం మనది. ఆయనకు వారసులం మనం. మనల్ని రిమోట్‌తో కంట్రోల్ చేసి నడిపించునట్లు ఆయన చేయలేదు. అలా అయితే అందరూ ఆయన చెప్పుచేతల్లో బ్రతికేవారమే! స్వతంత్రులనుగా మనల్ని చేయుటకు కారణం మనంతట మనం ఆయననెరిగి, ఆయనకై బ్రతికి, చనిపోయిన తరువాత ఆయన చెంతకే చేరువారముగా జీవించాలని. అలాంటి జీవితం ఇహమందు జీవించువారు మాత్రమే పరమందున్న ఆయన చెంతకు చేరువారని బైబిలు చెప్తుంది. కాబట్టి ఎన్నికైనవారు బ్రతుకుకాలంలో ఎంతో జాగరూకులై వుండాలి సుమా!

2లో...

"నీ ఆస్తిని అమ్మి బీదలకిమ్ము అప్పుడు పరలోకమందు నీకు ధనము కలుగును" ... ఇది ప్రభువు

## మినిస్ట్రీలు

7లో....

## గ్రేటర్‌విశాఖలో
## సెల్లార్లు మాయం -పెంట్‌హౌస్‌లు ఖాయం... ఓనర్లకు గాయం

2లో....

## పత్రికలు ప్రజాపక్షంగా ఉండాలి : ధర్మాన



శ్రీకాకుళం, క్రైస్తవనాడు ప్రతినిధి : శ్రీకాకుళం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన ఎపియుడబ్ల్యుజె సమావేశంలో మంత్రి ధర్మాన పాల్గొని మాట్లాడుతూ పత్రికారంగం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, ప్రజాసంక్షేమం కోసం పాటుపడాలని హితవు పలికారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేటట్లు తమ ప్రభుత్వం కృషిచేస్తుందని వివరించారు.

## శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పట్టభద్రులైన ఓటరు మహాశయులకు నమస్సుమాంజలి

శాసనమండలి ఎన్నికలు ప్రాధాన్యతా పద్ధతిలో జరుగుతాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి ఓటరుకు అనేకమైన ప్రాధాన్యత ఓట్లు ఉంటాయి. బ్యాలెట్ పేపరుపై ప్రాధాన్యత ఓటును సంఖ్యారూపంలో అభ్యర్థుల పేరు ఎదురుగా వేయాలి

అక్షర రూపంలో రాయకూడదు. ప్రథమ ప్రాధాన్యతతో గుర్తించిన బ్యాలెట్ పేపర్ మాత్రమే లెక్కింపు జరుగుతుంది. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేరు ఎదురుగా మీ ప్రాధాన్యతను ఇంగ్లీషు సంఖ్యా క్రమంలో వేయాలి.

ఉదాహరణకు :

| | |
|---|---|
| బూత్‌టక్కర్ ప్రత్తిపాటి | 1 |

**ప్రియులారా!**

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న మన **పి.బూత్‌టక్కర్** గారు మీ ప్రథమ ప్రాముఖ్య ఓటును అభ్యర్థిస్తున్నారు. తమ అమూల్యమైన ఓటును బ్యాలెట్ పేపర్‌లో వారి పేరుకు ఎదురుగా **ఇంగ్లీషు సంఖ్య1** గా వేసి అఖండ మెజారిటీతో ఆయనను గెలిపించాలని కోరుకుంటున్నాము.


బూత్‌టక్కర్ గారి అడ్రస్
30-12-13/4, Ranga Street,
Dabagardens,
Visakhapatnam-20,
98661 27770, 98481-99799,
0891-2526123,
E-mail : btuckar@yahoo.co.in

ఇట్లు
పాస్టర్ వేల్పుల సత్యనారాయణ
చైర్మన్
ఓఫీర్ మినిస్ట్రీస్, ఉత్తరాంధ్ర శాఖ
సెల్ : 9948810378



బూత్‌టక్కర్ ప్రత్తిపాటి
బి.ఎస్సీ., ఎం.ఎ., బి.ఎల్.,

**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం - కీర్తన**



# సర్వోన్నతుడు

(మొదటి పేజీ తరువాయి...)

దుష్టత్వం కనబరుచువారు మార్పు చెందుటకు దేవుడు ఎంతో అవకాశం ఇస్తాడు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నవారెందరో చరిత్రలో గలరు. నేటిదినాలలో కూడా అనేకులు తమ దుష్టక్రియలు విడిచి మంచివారిగా సమాజానికి ఉపయోగపడుట చూస్తున్నాం. ఇంకొందరు మొదట మంచివారే తుదకు దుష్టులుగా పరిగణింపబడేవారిగా మారుతున్నారంటారు. అందరూ మంచిగానే ఉండాలని దేవుడు కోరతారు. అంతటి ప్రేమామయుడే మనందరి కన్న తండ్రియైన సర్వోన్నతుడైన దేవుడు.

***"యెవని ప్రవర్తనను బట్టి వానికి శిక్ష విధింతును. మనస్సు త్రిప్పుకొని మీ అక్రమములు మీకు శిక్షా కారణములు కాకుండునట్లు వాటన్నింటినీ విడిచిపెట్టుడి"*** *(యెహె18:30)*

పై వచనంలో మనపై దేవుని కెంత ప్రేమో అర్థమవుతుంది. తప్పు చేయనివాడెవడు? తప్పును సరిచేసుకుని బ్రతుకువాడే మనిషి. అధికారమొచ్చింది కదా అని ఇష్టారాజ్యంగా ప్రవర్తించువారెందరో చరిత్రలో కనుమరుగైపోయారు. మరెన్నడును కనబడకుండాపోయారు. వచ్చిన అధికారం దేవుడిచ్చినదని గుర్తెరగాలి. ఆ ప్రాంతీయులైన తన పిల్లలకు సేవచేయుటకే దేవుడు తనను ఏర్పాటు చేసుకున్నాడని గ్రహించాలి. నేను, నాది అనుకునేవారెందరో కాలగతిలో కలసిపోయారని గ్రహించాలి. ఇంకొకసారి ఎన్నికలందు పోటీ చేయుటకు తమ బ్రతుకు కాలంలో అవకాశం లేనటువారెందరో గలరు. వారిని చూసైనా ఇప్పటి ఎన్నికలందు గెలిచినవారు మార్పు చెందాలని దేవుడు పెట్టిన ఉదాహరణగా వారిని భావించాలి. దేవుని ఇష్టాన్ని చిత్తాన్ని సంపూర్తిగా తెలుసుకుని, ప్రేమించి బ్రతికిన వారున్నారా? అని లేఖన భాగాలను చూస్తే...

తండ్రియైన దేవుని ఉద్దేశ్యాన్ని భూమిపై బ్రతుకునప్పుడు మన ప్రభువైన యేసుక్రీస్తు నెరవేర్చినట్లు కనబడుతుంది. దేవుని ఉద్దేశాలన్నియు క్రీస్తుకు పూర్వ ప్రవక్తలచే వందల సంవత్సరాల కాలంలో ప్రవచించబడివున్నాయి. వేర్వేరు కాల సమయాలందు ఆయా ప్రవక్తలు దైవాత్మచే పలికినారని అవన్నియు సంపూర్తిగా క్రీస్తు నెరవేర్చినట్లు లేఖనాలు సాక్ష్యమిస్తుంటే ఆశ్చర్యపోనివారెవరు? అవి చదివిన మన హృదయాలు తెరువబడి వెలిగింపబడాలి. వాక్యాగ్నితో మండాలి. అపుడే మనం క్రైస్తవులనిపించుకుంటాం.

***ఆ రాజులకాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము (దాని పొందినవారికి గాక) మరెవరికిని చెందదు; అది ముందు చెప్పిన రాజ్యములన్నింటినీ పగులగొట్టి నిర్మూలము చేయును గానీ, అది యుగముల పర్యంతము నిలుచును.*** *(దాని 2:44)*

పై లేఖనం మానవచరిత్రలో నెరవేరినట్లు చరిత్రను చదువుటబట్టి తెలుస్తుంది. యేసుక్రీస్తు లోకానికి దేవుని రాజ్యము వచ్చుననే ప్రకటనతో సువార్తను ప్రారంభించారు. అలా ప్రకటిస్తూ... దేవుని రాజ్యము వచ్చేయున్నదని, అది మీ మధ్యనే యున్నదని, ఆయనే స్వయంగా చెప్పుటచే దేవుని రాజ్యము పరిపాలన అప్పుడే మొదలైందని తెలుస్తుంది. మానవాళికి మహోపకారిగా, తరువాత దినాలలో శకపురుషుడిగా కీర్తించబడు యేసుక్రీస్తు భువిపైకి దేవుని శక్తిని, ప్రేమను లోకానికి బయలు పరిచినపుడే దేవుని రాజ్యం ఆరంభమైందని తెలుస్తుంది. క్రీస్తు శిలువ ద్వారా సర్వలోక పాపాల కొరకు తన పరిశుద్ధ రక్తం చిందించి, మరణించి, మరణాన్ని జయించి, దైవాత్మ స్వరూపంతో తిరిగిలేచినపుడే దేవుని రాజ్యం స్థాపించబడిందని లేఖనాలు నొక్కి వక్కాణిస్తున్నాయి. అందు కారణంగానే క్రీస్తు శిష్యుడైన యోహాను ఆ రాజ్యంలో పాలివాడనైన అనుపదం తన రచనలో వాడారు. రాజ్యం స్థాపించబడితేనే కదా ఎవరైనా పాలివారవగలరు. దేవుని కుమారునిగా ప్రపంచంలో అత్యధికులచే కీర్తించబడుచున్న వారే మన ప్రభువైన యేసుక్రీస్తు. సర్వోన్నతుని కుమారునిగా ఆయన సశరీరుడుగా ప్రత్యక్షమై సర్వోన్నతునిగా ఘనపరచుబడుచున్నారు. ఆనాడు ఆయన మానవునిగా మనతో సమానానుభవం కలవానిగా జీవిస్తూ దైవత్వం ఎలా ఉంటుందో చూపిన ప్రేమామయుడు. మానవులందరును దైవతత్వంతో ఎలా జీవించవచ్చో మార్గం చూపిన మహామనిషే ప్రభువైన యేసుక్రీస్తు. ఆయన ద్వారా స్థాపించబడిన దేవుని రాజ్యం ఆనాటి నుండి ఈనాటి వరకు అప్రతిహతంగా కొనసాగుతోంది. పైన లేఖనంలో వ్రాయబడినట్లు దానికెన్నటికినీ నాశనము కలుగదు. ఆ రాజ్యంలో పాలివారైన క్రైస్తవులెందరో తమ తమ జీవితాలలో గల చెడు స్వభావాలు నిర్మూలించబడి క్రొత్త జీవితాలు జీవిస్తూ సజీవసాక్షులుగా ఉంటున్నారు. వారు మరనేకులకు ఆశ్చర్యం కలిగించువారిగా, క్రీస్తుకు సజీవ సాక్షులుగా నేడు లోకంలో కనబడుట క్రీస్తును ప్రకటించుట సుమా! వారిలో ఎవరిని కదిపినా ఒక సజీవ సాక్ష్యం బయలుపడుతుంది. ప్రేమ అన్నింటిని కప్పునని, ప్రేమ నిత్యం నిలుచునని చెప్పిన ప్రభువైన యేసుక్రీస్తు సజీవ దర్పణాలే అనేక క్రైస్తవ జీవితాలు. క్రైస్తవులైనందుకు శ్రమను అనుభవిస్తే దానిని బట్టియే దేవుని మహిమపరచాలనే అత్యద్భుత లేఖన భాగాన్ని నెరవేర్చుటకు ఇష్టపడువారే నిజ క్రైస్తవులు. క్రీస్తును క్రీస్తుగా ఎరిగిన వారి జీవన విధానాలే వేరుగా ఉంటాయి. క్రీస్తును అంగీకరించుట అంటే మనస్సు మారుటే! తమ మార్గం మార్చుకొనుటే అని గ్రహించాలి. మన ప్రభువైన యేసుక్రీస్తు వ్రాయబడిన విధంగా పోవుచున్నాడని వ్రాయబడింది. దేవుని ఉద్దేశ్యం ప్రవక్తల ద్వారా వ్రాయబడిందని, ఆయన ఆ విధంగానే జీవించారని, క్రీస్తు తరువాత తరం వారు ఆయనను గూర్చి సాక్ష్యం వ్రాసారు. మరి మనం ఎలా పోతున్నామో ఆలోచించుకోవాలి. దేవుడు మన గూర్చి కూడా వ్రాసి ఉంటాడనుటకు సందేహమక్కరలేదు. తన కుమారుని గూర్చి వ్రాసిన దేవుడు మన గూర్చి వ్రాయడా? తప్పక వ్రాస్తాడు. దేవుని చిత్తం ప్రకారం వ్రాయబడిన విధంగా అనగా ఆత్మనడిపింపు ద్వారా మనం కూడా జీవించాలి. అప్పుడే మనం కూడా సర్వోన్నతుని పిల్లలమై ఉంటాము.


దేవునియందు భయభక్తులు కలిగి జీవించాలి. దేవుని యెడల యేసుక్రీస్తు అలా జీవించునట్లు వ్రాయబడి సాక్ష్యం కలిగివున్నారు. అందుకే నేటి ప్రపంచంలో మరెవ్వరికీ లేని, రాని ఆధిక్యత గలవారై శకపురుషునిగా కీర్తించబడుతున్నారు. ఏమి చెప్పాలన్నా, ఏమి చేయాలన్నా ఆయన శకాన్ని బట్టియే చెప్పాలి.

లేఖనాలను బట్టి, లోకాన్ని తన క్రీస్తుశకం ద్వారా శాసించుటను బట్టి ఆయన సర్వం మీద ఉన్నతునిగా కనబడుట వలన ఆయనను సర్వోన్నతునిగా భావించుట అతిశయోక్తి కానేరదు. ఆలోచించండి!

# సెల్లార్లు మాయం - ఓనర్లకు గాయం

విశాఖపట్నం, క్రైస్తవనాడు ప్రతినిధి : నగరంలోని ద్వారకానగర్, లలితానగర్, మధురానగర్ పరిసర ప్రాంతాల్లో అనేక అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు కొన్న వారికి కలుగుతున్న ఆవేదన అంతాఇంతా కాదు. కొన్న ఎవరిని కదిపినా, పార్కింగ్ స్థలం చాలదని, పెంట్‌హౌస్ నిర్మాణం ముందుగా తెలియపరచలేదని చెప్తున్నారు. కార్పొరేషన్ వారికి తెలియదనడానికి వీలులేదని చెప్తుంటారు. ఆ మాట విన్నవారికి నిజమనిపిస్తుంటుంది. ఎందుకంటే బీదలు బ్రతుకుతెరువు కోసం సందురోడ్లలో బడ్డీలు పెట్టగానే తెలుసుకుని తీసివేయుటకు ప్రయత్నించే సిబ్బందికి కార్పొరేషన్లో లోటులేదు. అటువంటి సామర్థ్యం కలిగిన అధికారులతో నిండినదే గ్రేటర్ విశాఖ. వారికి తెలియకుండానే పెంట్‌హౌస్‌లు, సెల్లార్‌లు నిర్మాణాలు జరుపుటకు అవకాశం లేదు. వారికి తెలిసినా షరా'మామూలు'గానే తీసుకుంటున్నారని ఫ్లాట్లు కొన్నవారు వాపోతున్నారు.

కొత్తవారితో గ్రేటర్‌విశాఖ పరిపాలన రాబోయే దినాలలో ఉంది. వారైనా అపార్ట్‌మెంట్లలో సౌకర్యాలు మెరుగుపరచునట్లు తగు జాగ్రత్త



తీసుకోవాలని కోరుతున్నారు. పాలకులు, అధికారులు ఈ విషయమై తక్షణం స్పందించి అటువంటి అపార్ట్‌మెంట్‌లను క్రమబద్ధీకరించాలని ఫ్లాటు ఓనర్లు ఆశిస్తున్నారు. వారి ఆశలు తీరుస్తారు కదూ... ప్లీజ్...!!

**కొసమెరుపు:** అపార్ట్‌మెంటులు తమ సంస్థలకు పేరుప్రఖ్యాతలు తెచ్చిపెట్టేవిగా నిర్మిస్తున్న బిల్డర్లు కొందరైనా ఉన్నందుకు సంతోషించాలి.

ఉచిత బైబిల్ పుస్తకాలు
బైబిలుకు సంబంధించిన పుస్తకాలు, క్రైస్తవ సాహిత్య పుస్తకాలు ఉచితంగా పంపిణీచేయబడును
డోర్ నెం. 58-11-18, సంజీవయ్యనగర్, రాజమండ్రి,
ఫోన్ : 08383-2463541, సెల్: 9346952065

సర్వ సత్య మహాసభలు
ముఖ్య ప్రసంగీకులు :
అపొ।। అద్దంకి రంజిత్ ఓఫీర్
స్థలం : సిబిఎం కాపౌండ్, నర్సీపట్నం, చింతపల్లిరోడ్
తేదీలు : 2007 ఏప్రిల్ 24,25,26
కన్వీనర్ : దైవసేవకురాలు రోజా; సెల్ : 9391682974
వివరాలకు : ఎలిషా, సెల్ : 9391185124

యూనివర్సల్ మ్యారేజెస్
క్రైస్తవ వివాహ వేదిక
అన్ని కులాల
కన్వర్టెడ్ క్రిస్టియన్స్
సంప్రదించండి





బ్రదర్ సి.ప్రవీణ్‌కుమార్
43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర,
రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090
హెడ్ ఆఫీస్ : హైదరాబాద్, ఫోన్ : 9393608090
బ్రాంచి : వరంగల్, ఫోన్ : 9394608090

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 11 జనవరి 16-31, 2007

దేవునికి స్తోత్రము! ప్రభువునందు ప్రియులకు హృదయపూర్వక వందనములు. మీరు మాపై చూపుచున్న అపారప్రేమను బట్టి దేవునికి స్తోత్రము. జనవరి మొదటి సంచిక మల్టీకలర్ లో వేయించుటకు అవకాశమిచ్చిన ప్రభువైన యేసుక్రీస్తుకు స్తోత్రము. పత్రిక స్థాపించిన అనతికాలంలోనే రెండవసారి మల్టీకలర్‌తో వచ్చిన మొదటి క్రైస్తవపేపరు మీ మా క్రైస్తవనాడు. స్వతంత్ర ప్రతిపత్తి గలిగి ఎటువంటి పక్షపాతం లేకుండా వార్తలు వ్రాయుటకు శక్తినిచ్చి మమ్మ నడుపుచున్న దేవునికి స్తోత్రము. క్రీ॥శ॥ 2007లో మరిన్ని ఘన విషయాలతో ప్రభువును వివరించుటకు సంకల్పించితిమి. పత్రికనందున్న వివరణలు చదివి ఆంధ్రా అంతటినుండి మమ్మను మీరు అభినందించుచున్న విధానాన్ని బట్టి దేవునికి మనందరి తరపున స్తోత్రములు చెల్లిస్తున్నాము. క్రైస్తవ పత్రికలలో ఇంతవరకు రానటువంటి, లేనటువంటి శీర్షికలతో నూతన పోకడలతో క్రైస్తవనాడు ఉందని మీరందరూ తెలియజేస్తుంటే మా బాధ్యత మరింత పెరిగిందని తలుస్తున్నాం. నిలబెట్టుకొనుటకు ప్రభువు సహాయంతో ప్రయత్నిస్తున్నాం. బైబిలునందున్న అనేక విషయాలు రాబోయేకాలంలో చర్చిస్తాం.... విశదీకరిస్తాం. ప్రభువిచ్చిన ఆధిక్యతను తలచుకుంటుంటే మాకిట్టి భాగ్యాన్నిచ్చుటకు మేమేపాటివారమని అనిపిస్తుంది. ప్రభువు చిత్తం నెరవేర్చుటలో, ఆయన ఘనతను ప్రకటించుటలో ఎటువంటి పరిస్థితులలోనైనా సర్వసన్నద్ధంగా ఉంటామని మరొకమారు తెలియజేసుకుంటున్నాము. **బైబిలునందున్నది లేఖనానుసారంగా తెలియజేస్తాం, అది ఎవరినైనమూ బాధ పరిస్తే వారు సరిచేసుకోవాలేగాని బైబిలునందున్న పదాలు మార్చలేమని గుర్తెరగాలి.** ప్రభువునందు ప్రియులు, క్రైస్తవనాడు స్థిరంగా దేవునిలో ఎదుగునట్లు ప్రార్థించే యుపిఎఫ్ ఫౌండర్ & డైరెక్టరు బిషప్ డా॥ కె. జాన్ పీటర్ మరియు యుపిఎఫ్ వారందరిని బట్టి దేవునికి స్తోత్రములు. వారందించుచున్న సంపూర్ణ సహకారానికై వందనములు. అదే విధంగా క్రైస్తవ నాయకులందరు వారి వారి సంఘాలలో క్రైస్తవనాడును గూర్చి ప్రకటించి సహకరించాలని ఆశిస్తున్నాం. క్రైస్తవనాడు అందరి పత్రికగా, పక్షపాతం లేని పత్రికగా ఉండునట్లు మీమీ ప్రార్థనలలో గుర్తుంచుకుంటారు కదూ.. ఇంతగొప్ప ఆధిక్యత నిచ్చిన దేవునికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతా స్తోత్రములు చెల్లించుకుంటున్నాము. -ఆమెన్ (అట్లవునుగాక).

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
**ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 98491-34647**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

## మానవుల తొలి పయనం ఎటు ?

### బైబిల్ × సైన్స్

ప్రముఖ వార్తా పత్రికలలో ప్రచురింపబడినవాటి వివరణ క్లుప్తీకరిస్తూ దేవుని జ్ఞానంతో సరిపోల్చుటయే ఈ శీర్షిక ముఖ్యోద్దేశం. చదువరులు గమనించాలి.

మానవజాతి ఆఫ్రికాలో పుట్టి ఖండాలన్నిటికి విస్తరించిందని మనకు తెలుసు. ఈ విస్తరణ మనదేశం మీదుగా ఆస్ట్రేలియా వరకూ సాగిందని ఇటీవల హైదరాబాద్‌లోని సీసీఎంబీ జరిపిన పరిశోదనలు తేల్చాయికూడా.

***అయితే.. ఈ విస్తరణ ఇదే దిశలో ఎందుకు జరిగిందన్న ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు.***

బ్రిటన్‌లో మార్టిన్ రిచర్డ్స్ అనే లీడ్స్ విశ్వవిద్యాలయ పరిశోధకుడు ఈ చిక్కుముడిని విప్పే వివరణ ఇచ్చారు. సుమారు 70వేల ఏళ్లక్రితం మనిషి సముద్ర జీవులరుచి మరగడంతో.. సముద్రతీరం వెంబడి ప్రయాణిస్తూ మనదేశం మీదుగా ప్రయాణించి నట్టు ఆయన అంటున్నారు. మానవజాతి ఆఫ్రికా ఖండంలో ఉన్నన్నాళ్ళూ మాంసంతో కడుపు నింపుకుంది. ఆ తరువాత మనిషి ఒక దశలో సముద్ర జీవులను తినడం మొదలు పెట్టాడు. సముద్ర తీరంలో ఆహార లభ్యత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి అదే మార్గంలో విస్తరించడం మొదలు పెట్టాడు. ఈ మొత్తం అంచనాలన్నీ బర్మా, అండమాన్, నికోబార్‌లలోని ఆదిమజాతి ప్రజల జన్యువులను విశ్లేషించడం ద్వారా చేసినవి.

ప్రియులారా! మనదేశ శాస్త్రవేత్తలు వివరించుటబాగుంది. ఆఫ్రికా నుండి మనదేశం మీదుగా ఆస్ట్రేలియా వరకూ ఎందుకు విస్తరించిందో ఏదోఒకకారణం చెప్పకుండా తెలియదని చెప్పి విజ్ఞత చూపించారు. తెలియని దానిని తెలియనట్లుగానే చెప్పుకున్నారు. ఇది మంచి పద్దతి. మనదేశస్తుల మంచి స్వభావాన్ని చాటుతుంది. బ్రిటన్ దేశస్థుడు వివరించినట్లున్న దాన్ని విశ్లేషించి చూద్దాం.... ఆఫ్రికాలో మానవజాతి మాంసాహారాన్ని తింటుబ్రతికిందని చెప్పారు. బాగానే ఉంది. తరువాత వారు సముద్ర జీవుల రుచి మరగడంతో అవి తింటూ తీరం వెంబడి ప్రయాణిస్తూ మనదేశం మీదుగా ఆస్ట్రేలియా వెళ్ళారనడం విజ్ఞులు ఆలోచించాలి. ఎందుకంటే ఆఫ్రికాకు సముద్రం మనదేశం వైపుగా మాత్రమే ఉందా? అమెరికా, బ్రెజిల్‌దేశం వైపు కూడా సముద్రం ఉంది. మరి మానవులు అటు విస్తరించలేదేం అని అడిగితే జవాబుంటుందా? ఆలోచించండి! మానవులు సముద్ర జీవుల రుచి మరగడం మీదుగా మానవజాతి మనుగడ సాగిస్తూ విస్తరించదనడం ఎంతవరకు న్యాయం. బ్రిటన్ దేశస్థులు అధిక శాతం క్రైస్తవులు చెప్పాలంటే క్రైస్తవదేశమది. బైబిలు చదివిన వారే అధికశాతం. పైనున్న శాస్త్రవేత్త పేరును బట్టి క్రైస్తవుడేయని ఊహించవచ్చు. ఎవరైతేనేం బైబిలు కలిగినవారు తక్కువున్న మనదేశ శాస్త్రవేత్తలే నయం తమకు మానవజాతి అలా విస్తరించుటకు కారణ తెలియదన్నారు. ఇంతవరకూ కొంతవివరణ మానవ మెదడునుండి పుట్టినది శాస్త్రీయతతో కలిపి చదివారు. ఈ విషయమై దేవుని జ్ఞాన గ్రంథమని క్రైస్తవులు తలచే బైబిలేమంటుంది? దేవునికి మనపై గల ప్రేమతో మనం విస్తరించుటకు కారణం ఏమిటి అని వివరించిన లెఖన భాగాలు కొన్నింటిని ధ్యానిద్దాం.

దేవుడు ఆదామును ఏదేనువనము నుండి తూర్పువైపు పంపి వేసినట్లు ఆదికాండం 2:23,24 స్పష్టం చేస్తుంది. ఆదామును ఫలించి, భూమిని నిండించి విస్తరించమన్నట్టు ఆది 1:28 తెలియజేస్తుంది. మానవజాతి అధికం కావాలని, విస్తరించాలని, భూమిని నిండించాలని, సముద్ర చేపలను, ఆకాశపక్షులను, భూమిమీద ప్రాకు ప్రతిజీవిని ఏలాలని దేవుని ఉద్దేశ్యమై యున్నదని బైబిలు చెప్తుంది. బైబిలు (దేవుని) ఉద్దేశం మనపట్ల ఎంత చక్కగుందో చూశారు. ఎందుకంటే ఆయన సమస్త మానవాళిని తన సంకల్పం చొప్పున భూమి మీద కన్న తండ్రియైన దేవుడు. తండ్రి తన బిడ్డలను గూర్చి మంచిగానే చెప్తాడు. ఆదాము వెళ్ళగొట్టబడింది తూర్పువేపు, శాస్త్రవేత్త అన్నట్లు ఆఫ్రికాయే మానవజాతి పుట్టిల్లు అయితే బైబిలునందు ఏదేను ఆఫ్రికాలో భాగమైతే ఆఫ్రికాకు తూర్పువైపున్న దేశమైన మన హిందూ దేశము మీదుగా ఆస్ట్రేలియా వరకు సాగినట్లు చెప్పవలసిన క్రైస్తవ శాస్త్రవేత్త అలా చెప్పక బైబిలును నమ్మక (చదువు దేవుని నమ్ముటకు అడ్డమేమో), తిండికోసంమని విస్తరించినట్లు చెప్పుట న్యాయంగా అనిపిస్తుందా? దేశంలో కరవు సంభవిస్తే తిండి కోసం వలస వెళ్లవచ్చు. అప్పట్లో మానజాతి మొదలు కాబట్టి కరవుండుటకు ఆస్కారం లేదు. ఆదాము తరువాత, ఆదాము కొడుకైన కయీనును గూర్చి...

**"అప్పుడు కయీను యెహోవా (తండ్రియైన దేవుడు) సన్నిధిలో నుండి బయలుదేరి వెళ్లి ఏదేను (ఆఫ్రికా)కు తూర్పుదిక్కున (మనదేశం వైపు) నోదు దేశములో కాపురముండెను.** (ఆది 4:16)

ఆదాము కుమారుడైన కయీను ప్రయాణం కూడా తూర్పు వైపునకే. అటు తరువాత దేవుని ఆశీర్వాదంతో విస్తరించిన మానవజాతి పాపం చేయుట వలన దేవుని కృపను పోగొట్టుకుని జలప్రళయంతో నాశనమైనట్లు నోవహు చరిత్ర ఆదికాండము 6:13లో వ్రాయ బడింది.

ఆవిధంగా లయమైన తరువాత రక్షింపబడిన నోవహు కుటుంబం ద్వారా దేవుడు మరలా మానవజాతిని విస్తరించమని దీవించగా అప్పటి నుండి ఇప్పటివరకు అనగా మరలా ప్రభువైన యేసుక్రీస్తు వచ్చు వరకు విస్తరిస్తారని బైబిలు సాక్ష్యమిస్తుంది.

**"జలప్రవాహము గతించిన తరువాత వీరిలో నుండి జనములు భూమి మీద వ్యాపించెను"** (ఆది 10:32)

**"భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను. వారు 'తూర్పున' ప్రయాణమై పోవుచుండగా...**

(ఆది 11:1,2)

ప్రియులారా! బైబిలునందు వ్రాయబడిన విధము ఆలోచిస్తే దేవునికి మనపై ఎంత ప్రేమో అర్థమవుతుంది. తన పిల్లలమైన మనము ఆయన సంకల్పానుసారంగా తూర్పువైపు విస్తరించబినట్లు వ్రాయబడియున్న బైబిలు లేఖనాలు ఎన్నేళ్ల క్రితంవో మీకు నేను చెప్పనక్కర్లేదు. నరులు విస్తరించుటకు కారణంకేవలం తిండియే అని నరులు చెప్పుకునే రోజులివి. దేవుడైతే తన పిల్లలైన మనకోసం అలా వ్రాయించలేదు. మనం విస్తరించుటకు కారణం ఆయనేయని, ఆయన వాక్కే మనలను నడిపించి తూర్పువైపు విస్తరింపజేసిందని వ్రాయించిన దేవునికెంత ప్రేమ మనపై ఆలోచించండి. అటు తరువాత తరము వాడైన అబ్రహామును గూర్చి వ్రాయబడిన లేఖనం...

**"అక్కడ నుండి అతడు (అబ్రాము) బయలుదేరి బేతేలుకు 'తూర్పున' వున్న ... బేతేలుకును 'తూర్పున'నున్న హాయికిని మధ్య...** (ఆదికాండము 12:8)

ఆదాము నుండి అబ్రహాము తరము వరకు కోట్లాది జనులు పుట్టి, వారందరకును దేవుని చిత్తప్రకారం తూర్పువైపునకు ప్రయాణంచినట్లు వ్రాయబడిన లేఖనాలు చదివారు. నరజాతి విస్తరణ గూర్చి మానవజ్ఞానం చెప్పినదానికి, దేవుని జ్ఞానం (బైబిలు) చెప్పినదానికి గల వ్యత్యాసం గమనించుంటారు. సృష్టిలో ప్రతి సందేహానికి సమాధానమే బైబిలని,మన పిల్లలకు పాఠ్యాంశములుగా మనందరం ఇప్పటి నుండే నేర్పుటయే దేవుని ఎరుగుట.


ఇటువంటి వివరణలు మీనుండి కూడా ఆశిస్తున్నాం.... పంపుతారు కదూ....!

KSM

MARRIAGE BUREAU



TRAVELS (Abroad Services)



MARINE ACADEMY



D.No. 40-56-1, Sanjeevayya Colony, Near Logos Church, NH-5 Road, Waltair R.S., Visakhapatnam, A.P. **Phone : 0891 - 2520714, Cell :98850 73965**

**మీ మాట- మా మాట**

పాఠకులపేజీ
మీ ఉత్తరాలకై
వేచి వున్నాం.

**మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.**

**'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థించండి!**
**చందాదారులై ప్రోత్సహించండి !!**
**ప్రకటనలిచ్చి సహకరించండి!**

# దేవుని చిత్తం

**సైమన్ డేనీ**

(గత సంచిక తరువాయి....)

యోనా ఒక ప్రవక్త - అయితే ఏంటట! తన దురభి మానాన్ని , మూర్ఖ చిత్తానికి అడ్డంగా పెట్టాడు. చివరకు ఏమైంది? దేవుని సమయం కోసం, దేవుని ఏర్పాటు కోసం ఎదురుచూడకుండా, బుద్ధిహీనంగా శారా చేసిన పని ఏమిటి? దాని ఫలితం, పర్యవసానం ఏమైంది? సుమారు 70, 80 దేశాల్లో లక్షలాది మంది ఘోరమైన చావులకు బలి అవుతూనే వున్నారు కదా ఈ రోజుకీ! అలాగే దైవనడిపింపు లేకుండా ఈరోజుల్లో ప్రార్థన లేకుండా, దైవజనుల సలహా లేకుండా, గ్రుడ్డి ఎద్దు చేనులో పడినట్లు పుల్లయ్యయామారం వెళ్లినట్లు, ముందు వెనుక చూడకుండా, రంగు బాగుందనో, డబ్బుందనో, మంచి ఇల్లు, ఉద్యోగం ఉందనో తొందరపడి పెళ్లి చేసుకుంటే అది వారం రోజులకే పల్టీ కొట్టదా? ఆ తరువాత, దొంగలు పడ్డ ఆరు నెలలకు, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు, "అయ్యో ప్రభువా, నాకెందుకింత అన్యాయం చేశావు?" అని ఎంత గింజుకున్నా, చచ్చేవరకు ఉప వాసాలున్నా, నీ ప్రభువు వినడు. ఒకవేళ విన్నా, 'నీ పెళ్లి నేను చేయలేదు పో" అంటాడు. దీనంతటి వల్ల నష్టపోయేది ఒకరా, ఇద్దరా కాదు, రెండు కుటుంబాల వారు, వారి బంధువులు, స్నేహితులు, ఆప్తులు - ఎంతోమంది.

దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి కళ్లతోచూస్తూ నడవకూడదు. విశ్వాసంతో చూడాలి. నాకు రుజువు కావాలని పిచ్చి కేకలు వేయడం, పిచ్చి ప్రార్థనలు చేయడం వల్ల ఏమీ లాభం ఉండదు. అది బైబిల్లో ఉండదు. దేవుడు నీకు దర్శనంలో చెప్పడు- అది అసాధ్యం!

నీవు విశ్వసించే విషయాల్లో ఇంట్లో వాళ్లు, ఇతరులు ఏమనుకుంటారో నీకనవసరం. నీ దిన దిన జీవితంలో, ఉద్యోగంలో, వ్యాపారంలో, సేవలో, విశ్వాసంలో, విశ్వాసంతో కొనసాగడం వల్ల ఏమీ లాభం లేదనుకుంటావు కానీ, నీ విశ్వాస జీవితాన్ని దేవుడు మహాగొప్ప పనులు జరిగించడానికి, నీవు వూహించని విధంగా ఆత్మల్ని రక్షించడానికి ఉపయోగించు కుంటాడు. ఇండియాలో నీవు ఉద్యోగం చేస్తుంటావు.

ఐరోపా ఖండం నుండి వచ్చినవా డొకడితో నీవు యేసును గూర్చిన సాక్ష్యం చెప్తావు. వాడు తరువాత ఉద్యోగం మానుకుని, సేవలోకి వచ్చి, వందలాది మందిని రక్షించి, వందల సంఘాలు కడతాడు. ఇది నీకు తెలీకుండానే జరిగిపోతుంది. నీవు చేసింది ఘన కార్యం కాదనుకుంటావు - అదంతే! చిన్న నిప్పు - విస్తారమైన అడవిని తగలబెడుతుంది. దేవుని వాక్యం కూడా అంతే! నిప్పురవ్వ లాంటి సాక్ష్యం!

దేవుడు నీకోసం ఒక కార్యక్రమాన్ని సిద్ధం చేసి ఉంచుతాడు. దాని మధ్యలో, నట్టనడుమ నీవుండాలి. క్రీస్తు నీ కోసమే చనిపోయాడని నీవు నమ్మితే నీవు ఆయన కోసమే జీవించాలి. ఆయన కోసమే చనిపోవాలి.

యోబు జీవితంలో ఏం జరిగిందో, ఎందుకు జరిగిందో బైబిలు చదివే నీకు తెలుసు గానీ, యోబుకు తెలీదు! అలాగే నీ జీవితంలో జరిగేవి, జరుగుతున్నవి, జరగబోయవి కూడా అంతే - నీకు తెలీదు. దేవుని చిత్తమంటే అది కలగూర గంప - ఐశ్వర్యం, పేరు, సంపదలు, మేడలు, మిద్దెలు, కార్లు, బంగ్లాలు, డబ్బు, బంగారం, రోగం, జబ్బులు, వేదనలు, శ్రమలు, ఊహకందని కార్యాలు మొదలగునవి ఎన్నో ఉంటాయి. నీవు నెరవేర్చవలసిన దేవుని చిత్తం దేవుడంత గొప్పది, పెద్దది, దాన్ని నీవొక్కడవే నెరవేర్చలేవు. అందుకే నీవు ఆయన మీద ఆధారపడాలి. నీ స్వంత తెలివి, ధనం, ఆలోచనలు, శక్తి ఎందుకూ పనికిరావు. ఆయన చిత్తాన్ని నెరవేర్చడానికి ఏమి అవసరమో అవి ఆయనే సప్లై చేస్తాడు. దేవుని వాక్యానికి బయటినుండి వచ్చే మాటలు వినకు, నమ్మకు, దేవుని వాక్యాన్ని మాత్రమే నమ్మడం వల్ల నీకు కలవరం తగ్గుతుంది. ధైర్యం పెరుగుతుంది. దేవుని మనసును మనం బాధించినా, ఆయన్ని మహిమపరిచినా, ఆయన సన్నిధి మాత్రం మనల్ని అంటిపెట్టుకునే ఉంటుంది. దినదినమూ వచ్చే కష్టాల వల్ల మనం దేవునికి లోబడటానికి ఎంత ఇష్టం చూపుతున్నామో తెలుస్తుంది.

***క్రైస్తవ జీవితం అంటే మేఘాల్లో తేలిపోవడం కాదు. కలలు కనడం, పిచ్చి పిచ్చి దర్శనాలుచూడటం కాదు, మన మనసులు, ఆత్మలు దినదినం నూతన పరచబడుతూ ఉండాలి. అణకువతో నిండిన హృదయం, ఆత్మతో నింపబడిన ఆత్మ, వాక్యంతో నిండిన ఆలోచనలు కావాలి.***

ఆయన మన జీవితంలో, మన జీవితంతో ఏం చేస్తున్నాడో మనకేమాత్రం అర్థం కాకపోయినా ఆయన్నిమాత్రం పూర్తిగా నమ్మడం నేర్చుకోవాలి.

మన జీవితం ఎన్నో కథలతో నిండివుంటుంది. చిన్న చిన్న పొడుపు కథలు - మనం విప్పలేము, ఎన్నో పొట్టికథలు - మనం అర్థం చెప్పలేనివి. అవన్నీ మర్మాలే! అయినా ఆయన్ని ప్రేమించే వారికి, అంటే ఆయన సంకల్పం (చిత్తం) చొప్పున పిలువబడిన వారికి, మేలు కలగడానికై సమస్తం సమకూడి జరుగుతాయి. అందుకే, "నేననుకున్నట్లు కాదు ప్రభువా, నీవనుకున్నట్లే చేయి" అని ప్రార్థించగల తగ్గింపు కావాలి. అంటే అంతగా మనం విరగొట్టబడాలి. అపుడే కాలం అనే గుల్లలోనుండి పొడుచుకుని బయటకు వచ్చి నిత్యత్వంలో ఉండే ఆ ప్రశస్తమైన వాతావరణంలో పరిశుభ్రమైన ఆత్మ ఊపిరి పీల్చు కోగలం.

ఈలోక పద్ధతుల్ని అనుసరించ కుండా, మన మనస్సులను నూతన పరచుకుంటూ ఆయన మహిమ కొరకు మనల్ని పవిత్ర పాత్రలుగా చేయమని అడుగుదాం.

దేవుని వాక్యప్రకారం ఆలోచిం చడం, ప్రార్థించడం నేర్చు కుందాం. నిన్నుపుట్టించిందే ఆయన చిత్తం నెరవేర్చుకోడానికి.

అందుకే ఆయన నిన్ను విడువకుండా, ఎడబాయకుండా ఉండడానికి నిన్ను ఆయన అరచేతి లోనే చెక్కించి ఉంచుకున్నాడు. నీలో ఆయన చిత్తం నెరవేరేవరకు నీవు అమరుడవే! అందుకే, ఏది ఏమైతే నీకెందుకు? ఈరోజు జీవంతో వున్న నీవు, నీజీవితాన్ని ఏవిధంగా ఉపయోగించుకుంటున్నావు?

**('లైట్ ఆఫ్ లైఫ్' - అనువాదం సైమన్ డేనీ)**

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజరస్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు



# చాకిరేవు



- ఎడిటర్

# అలవాట్లో పొరపాటు హల్లేలూయా!

ప్రియులారా! అల్లెలూయా అనునది ఎక్కువశాతం క్రైస్తవులలో వాడుకపదం. బోధకులనేకులు దేవుని వాక్యం మధ్యలో అల్లెలూయా అని చెప్పుచూ విన్నవారిని కూడా చెప్పమందురు. ఒకవేళ వారు నెమ్మదిగా చెబితే అదేదో తప్పులా భావించి, తినలేదా, హుషారుతగ్గింది. గట్టిగా ఎలుగెత్తి చెప్పండి అని చెబుతూ వారు కూడా బిగ్గరగా చెప్పుదురు. అలా వారూ, ఆలకించువారు ఏకమై గట్టిగా అల్లెలూయా అని చెప్పుదురు. అప్పటికి గానీ ఆ బోధకులకు ఆనందం కలుగదు. మరికొందరైతే విశ్వాసులను పురిగొల్పుతూ దిక్కులు పిక్కటిల్లేలా, స్లాబు కదిలేలా, గోడలు అదిరేలా ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించేలా చెప్పమందురు. ఇక్కడే రెండు తప్పిదాలు అనేక సంఘాలలో, కూటాలలో దొర్లుట సర్వసాధారణమైంది.

**మొదటిది :** అసలు మనకివ్వబడిన తెలుగు బైబిలందేమి కలదు అని ఎప్పుడైనా పరీక్షించారా? ఇప్పుడైనా ప్రకటన గ్రంథం 19 అధ్యాయం 1వ వచనం బైబిలు తీసి చూడండి. అక్కడ "ప్రభువును స్తుతించుడి" అనుంటుంది. అక్కడొక నెంబరు లేక ఇంగ్లీషు అక్షరం కనబడుతుంది. ఫుట్‌నోట్ నందు అల్లెలూయా అని వుంటుంది.

ప్రియులారా! మనందరము బైబిలును మాత్రమే అనుసరించాలి. లోకంలో గల సోకు బైబిలందున్న అక్షరాలకు ప్రాకితే ఎలా? హల్లెలూయా అని అనేకులు అంటుంటారు. "అ" అక్షరానికి బదులు "హ" అక్షరాన్ని వాడుట ఎంతవరకు సమంజసమో ఆలోచించండి. ఇదేం పెద్ద తప్పుకాదులే అనిపిస్తుందా మీకు. అట్లనరాదు ఎందుకనగా "అక్షరదోషం అర్థాన్ని చంపును" బైబిలును సక్రమంగా చదివి అక్షరాలను క్రమంగా పలుకకపోతే ఎలా? వ్రాయబడిన వాటిని మార్చుటకు మనకేమి అధికారముంది?

తర్జుమాలో వ్రాసిన వాటిని మాత్రమే మనం చదవాలి. స్టైలుగా ఉందికదాని 'హ'ల్లెలూయా అని అనరాదు. దేవుని యొద్ద మనం జాగరూకులై యుండాలి సుమా! 'అబ్రహాము'ను 'హబ్రహాము' అని, అమెరికాను 'హమెరికా' అని పలుకలేని, పలుకబోని మనం బైబిలునందున్న అల్లెలూయాను హల్లెలూయా అని పలుకుట న్యాయమా? మీకై మీరు ఆలోచించండి. ఒకవేళ డిక్షనరీలో అలా ఉందంటారా? డిక్షనరీతో మనకేమి సంబంధం. మనకు బైబిలే ప్రామాణికం, కాదనగలరా? డిక్షనరీ పదాలకు అర్థాలు తెలిసికొనుటకే, డిక్షనరీ బైబిలును శాసించే స్థాయిది కానేరదు. లోకంలో బ్రతుకునప్పుడు లోకానికి సంబంధించిన దేశాల, మనుష్యుల పేర్లను ఖచ్చితంగా పలుకుతాం. లేకపోతే అనేక గొడవలకు దారితీస్తుంది పరిస్థితి.

దేవుని గ్రంథం చదువునప్పుడు, అందున్న పదాలను పలుకునప్పుడు అనేకులకు ఎందుకు శ్రద్ధ ఉండదు? లోకం కంటే దేవునికి, దేవుని లేఖనాలకు మరెక్కువ భయభక్తులు చూపించాలని గ్రహించిందెందరు? దేవుని లేఖనాలందున్న పదాలను చదువునప్పుడును, పలుకునప్పుడును ఎంతో వినయ విధేయతలు కలిగి ఉండాలని కనీస ఇంగితజ్ఞానం లేకపోతే ఎలా? ఆలోచించండి. ప్రియులారా! అటువంటి వారెవరైనా ఇప్పటినుండైనా అక్షరదోషాలు లేకుండా దేవుని లేఖనాలు చదువువారై ఉండాలి. లోకపదాలు చదువునప్పుడును, వ్రాయునప్పుడును తప్పులు ఒకటి అరా దొర్లినను అవి మనకు సంబంధించినవి గాన తక్కుమార్కులతో గట్టెక్కిపోతాం. లేకపోతే సరిచేసుకుంటుంటాం. మరి లేఖనాలు ప్రశస్తమైనవని ఎరిగి సరిచేసుకోకపోతే ఇహమందు శ్రమలు తప్పవు. ఇహమే సరిలేకపోతే ఇక పరమెక్కడ? అక్షరదోషం వల్ల వ్యక్తిని చంపివేసినట్లు బైబిలునందు లేఖనాధారం కలదు. సమస్తమును పరీక్షించు దేవుని ఎదుట వున్నామని మనం ఎల్లప్పుడును గుర్తుంచుకుని భయభక్తులతో బైబిలు చదివి దైవాశీర్వాదాలు పొందుదాం.

**రెండవది :** 'అల్లెలూయా' అంటే బైబిలునందు (ప్రకటన 19:1) లో "ప్రభువును స్తుతించుడి" అనుంది. అంటే మొదటగా అల్లెలూయా అని పలికినవారు ఎందుటివారితో ప్రభువును స్తుతించమని చెప్తున్నట్లు అర్థమిస్తుంది. ఎదుటివారు ప్రభుకు స్తుతులు లేక స్తోత్రాలు అని అనుట సరియైనది. అంతేకానీ వారు కూడా వీరికి అల్లెలూయా అని చెప్పుట తప్పు సుమా! అలా అనకుండా ప్రభువును స్తుతించాలి. స్థూలంగా ఆలోచిస్తే మనకెదురుగా వున్నవారు ప్రభువును స్తుతించుడి (అల్లెలూయా) అని చెప్పితే మనము కూడా ప్రభువును స్తుతించుటకు ఖాళీ లేనట్లు వారినే స్తుతించండి అనునట్లు అల్లెలూయా (ప్రభువును స్తుతించుడి) అని పలుకరాదు. అలా అంటే మనం పరోక్షంగా వారినే స్తుతించమన్నట్లు అర్థం. వారూ స్తుతించక వీరూ స్తుతించకపోతే దేవుని స్తుతించువారెవరు? బాగా ఆలోచించాలి మీరు.

ఇదే కోవలోకి ప్రైజ్‌ది లార్డ్ (దేవుని ఘనపరచండి) అనే ఆంగ్లపదం కూడా వస్తుంది. మనందరం ఇకపైనైనా బైబిలునందున్న లేఖనాలను పరీక్షించుచు చదువువారిగా ఉండుటకు ఇష్టపడదాం.

తండ్రియైన దేవుని అభీష్టాన్ని నెరవేర్చి పిల్లలుగా ఇహమందు జీవించుటకు ప్రయత్నిద్దాం. ప్రభువు మనందరకును అటువంటి సహాయం దయచేయుచునే యున్నాడు. దేవునికి స్తోత్రము.

## ÔÙNdóYÆ£'K+!

- ◆ ప్రపంచంలో ప్రతి ఐదు సెకన్లకు ఒక బైబిలు తయారగుచున్నదని అంచనా!
- ◆ పరిశుద్ధత అనుమాట పాత, క్రొత్త నిబంధనలలో మొత్తం (830+250) 1080 సార్లు కలదు.
- ◆ యెహోవా అనుమాట బైబిలునందు 7000 సార్లు కలదు.
- ◆ ఏడు (7) అనే సంఖ్య బైబిలునందు 120 సార్లు కలదు

- సేకరణ : వి.విన్సెంట్‌బాబు

- ★ బైబిలు ముద్రించబడి అందుబాటులోకి వచ్చిన తరువాత సంవత్సరాలలో నుండియే ప్రపంచంలో అనేక విజ్ఞాన సంబంధ విషయాలు ఆవిష్కరించబడ్డాయి. రకరకాల యంత్ర, వైజ్ఞానిక పరికరాలను కనిపెట్టిన శాస్త్రవేత్తలు పుట్టారు. వారు ఆవిష్కరించిన వాటి వల్ల మానవ జీవన విధానం వేగవంతమైంది. "నీ వాక్యము వెల్లడి అగుటతోడనే వెలుగు కలుగును" అనే దేవుని మాట నెరవేర్పు లోకపరంగా కూడా నెరవేరినట్లు క్రైస్తవులు తలంచుటకు ఆస్కారమేర్పడింది. వైజ్ఞానిక యంత్ర సంబంధ వస్తువులను కనిపెట్టిన వారిలో అధికులు ఇశ్రాయేలీయులే!
- ★ క్రీ॥శ॥ 1972 సంవత్సరంలో పోస్టల్‌శాఖ పిన్‌కోడ్ నెంబరును ప్రవేశపెట్టింది.
- ★ మనుష్యుల్లో వంశపారంపర్యంగా వచ్చే జబ్బు కలర్ బ్లైండ్‌నెస్.
- ★ భారతదేశంలో అతి పురాతనమైన పర్వత శ్రేణి ఆరావళి పర్వతములు.

- సేకరణ : వైఎల్ రవిరాజు


మీ... మా...
క్రైస్తవనాడు
చందాదారులై
సువార్తకు
సహకరించండి
ఆధ్యాత్మిక మేలు
పొందండి

కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.

సెల్ : 98491 34647

## నిత్యజీవమిచ్చు బైబిలు నేర్చుకుందాం! నేర్పుదాం! ప్రభువు యిచ్చు మేలు పొందుదాం!!

# బైబిల్ ప్రాముఖ్యత




**జ్ఞానుల నాలుక మనోహర మైన జ్ఞానాంశములు పలుకును.** సామెతలు 15:2

బైబిలు దేవుని గ్రంథమని, అందు గల లేఖనాల పరమార్ధం మానవులందరును ఎరిగి తనను తెలిసికొందురని దేవుని ఉద్దేశ్యమై ఉన్నది. దేవుని ఉద్దేశాలను సం పూర్ణంగా ఎరుగుటకు దానిని దివారాత్రులు ధ్యానింప బద్ధులై యున్నాము. దేవుని ఉద్దేశాలను ఎరుగుట ఎలా? అలా బైబిలును పరిశోధిస్తే....

**కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చు ను. యెష 28:13**

దేవుడు తను చెప్ప దలచుకొన్నది ఒకేచోట చెప్పరని, కొంత ఒకచోట, మరికొంత ఇంకొక చోట ఉంటుందని, వాటిని వెతికి చదివి గ్రహించి ఒక వరుసక్రమములో చదువున ప్పుడే ఆయన ఉద్దేశ్యములు మనకు అవగాహనమగును. మన ఉద్దేశాలను అందులో జొప్పించరాదు. అది మనకు శ్రమ.

**ఆలోచన చెప్పువారు లేనిచోట ఉద్దేశ్యములు వ్యర్థమ గును. ఆలోచన చెప్పువారు బహుమంది యున్న యెడల ఉద్దే శములు దృఢపడును. సామి 15:22.**

పై లేఖన భాగం మనం గ్రహిస్తే ఆలోచన చెప్పువారు లేకపోతే ఉద్దేశాలు అవి మానవులవైనా, దేవునివైనను వ్యర్ధమగునని తెలుస్తుంది. **మనం దేవుని గూర్చి ఆలోచించున ప్పుడు, దైవాలోచన కలిగి సత్యవాక్య మును సరిగా విభజించువానిగా ఉండవలెను.** లేనియెడల దేవుని వాక్యము కలిపి చెరుపబడి కుటుంబములకు కుటుంబములే నరక పాత్రులగుటకు అవకాశ మెక్కువ.

బైబిలును విపులంగా తెలియజేస్తున్నందున అభినందిస్తున్న వారందరిని బట్టి దేవునికి స్తోత్రములు.

**ఎందుకు నమ్మాలి?** ప్రియులారా అలాంటి ప్రశ్నలకు ఖచ్చితంగా జవాబు చెప్పగల దేవుని జ్ఞాన గ్రంధమే బైబిలని ముందు మనం నమ్మాలి. చదివి గ్రహించి ప్రశ్న అడుగువారికి సాత్వికముతో వివరించాలి. **బైబిలును నిరూపిం చుటకు నిలబడాలి.** బైబిలుకున్న శ్రేష్టతలను గూర్చి ఆలోచించు నపుడు క్రైస్తవులకు అనేక ఆశ్చర్యకర సంగతులు తెలుస్తుంటాయి. మన బ్రతుకుకాలంలో వాటిని వివరిస్తే చాలు. కొన్ని శ్రేష్టతలను చూద్దాం....

**బైబిలు మానవ జ్ఞానంతో వ్రాయబడిన గ్రంథమనుటకు ఆస్కారం లేదు. ఎందుకనగా అందున్న సంగతులు వ్రాయుటకు దేవునిచే ఎన్నుకోబడ్డవారు ఇప్పటింత శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కలవారు కారు. ఇది చదువరులు గ్రహించవలసిన అత్యుత్తమ శ్రేష్టమైన విషయం.**

వారు వారి బ్రతుకు కాలంలో వ్రాసిన సంగతులు దేవుని ఆత్మ ప్రేరణతో వ్రాసినారని బైబిలు స్వసాక్ష్యమిస్తుంది. ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదుగాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడిన వారై దేవుని (సహాయము) చేత పలికిరి (2పేతు 1:21). పై వచనం ప్రకారం బైబిలునందున్న ప్రవచనాలు మానవుల జ్ఞానం కాదని దేవుని ఆలోచనలని తెలుస్తుంది. దేవుని ఉద్దేశాల నెరవేర్పంతయు క్రీస్తునం దున్నదని తెలియని క్రైస్తవులుం దురా? అందును బట్టి బైబిలు ఆనాటినుండి నేటివరకు ఎందరో సామాన్యులకు, అసామాన్యులకు, పామరులకు, పండితులకు, ఆలోచనలో పడవేసేదిగా, ఆశ్చర్యం కలిగించేదిగా కనబడ్తుంది. మానవ జ్ఞానం దినదినం అభివృద్ధి చెందు తుంటుంది. అప్పటినుండి ఇప్పటి వరకు ప్రపంచ చరిత్రను తిరగేస్తే ముందుతరం వారు ఊహించని వెన్నో తరువాత తరం వారు కనిపెడ్తున్నారు. ముందు తరంలో గొప్ప అనిపించుకున్న ప్రతి వస్తువులు తరువాత తరంలో వెలవెలబోతు న్నాయి, అవి మానవ జ్ఞానంతో కనిపెట్టినవి గాబట్టి. దేవునిజ్ఞానం ఉన్నతమైందని బైబిలు సెలవిస్తుంది. అది పరిశోధింపశక్యం కాదని చెబుతుంది. కాబట్టి బైబిలునందున్న దేవుని జ్ఞాన సంగతులు ఆనాటినుండి ఈనాటి వరకు, ఇప్పటి నుండి మరెప్పటికైనా క్రొత్తగానే అగుపించును. ఆలోచిం చు వారికి బైబిలు తన యొక్క శ్రేష్టత్వం తెలుపుతుంది.

బైబిలును నమ్ముటకు శాస్త్ర సాంకేతిక పరమైన అంశాలెన్నో ఆధారంగా ఉన్నాయి. అవసరాన్ని బట్టి తరువాయి సంచికలలో వాటిని కొంత కొంతగా వివరిస్తాము. బైబిలు నందున్న చరిత్రను విద్యాలయాలలో బోధింపబడు చరిత్రలో గల అంశాలు బలపరుస్తున్నాయి. అందునుబట్టియైనా బైబిలును నమ్మాలి సుమా! ప్రథమ ఫలం దేవునిదే అంటే ఎవరికిని అభ్యం తరం కాదు. బైబిలు కూడా ముందుగా ఆయన (దేవుని)కిచ్చి ప్రతిఫలం పొందగలవాడెవడు (రోమా 11:35) అని ప్రశ్నిస్తుంది. కాబట్టి జాన్ గూటంబర్గ్ అచ్చు యంత్రం కనిపెట్టిన తరువాత ముందుగా అచ్చువేయించుకున్న దేవుని జ్ఞాన గ్రంధమే బైబిలని మనకు తెలుసు. సర్వోన్నతుడైన దేవుడు తన భవిష్యత్ జ్ఞానమును బట్టి మానవులకు తన గ్రంధాన్నిచ్చున పుడు మొదటి ఫలముగా ముద్రించుకున్నట్లు చేసుకున్నాడని క్రైస్తవులు తలంచుటకు అవకాశమేర్పడింది. బైబిలునందు యేసు క్రీస్తుని గూర్చి వ్రాయబడిన సువార్తలో ఆయన అన్నియు కొత్తవి అనగా మొదటిసారిగా ఆయనే వాడినట్లును, ఆయనకై ఏర్పాటుచేసి నట్లును కలదు. ఉదాహరణకు ఆయనెక్కి వచ్చిన గాడిదపిల్ల, ఆయననుంచిన సమాధి.... దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు విషయంలో చూపిన అపారప్రేమను ఏమని వర్ణింపగలం. అటువంటి ప్రేమ మనజీవితాలలో కూడా కనబర్చే దేవునిని కలిగివున్నాం.

**ఎన్నో నిజాలు ప్రకటించిన బైబిలు గడ్డి, చెట్లు ముందు పుట్టాయని తేల్చి చెబితే నమ్మాలి కదా!** బైబిలునందున్న అనేక విషయాలు నిరూపణకు నిలబడు తున్నాయి. లోకానికి తమ శక్తిని చాటుతున్నాయి. అందు కారణంచే బైబిలును మత గ్రంథంగా తలచక దేవుని రహస్యాన్ని, విశ్వరహస్యాన్ని తెలియజేప్పే గ్రంథంగా భావించి అందరూ పరిశోధించునట్లు చేసి, అనేక దేవుని మర్మాలు లోక మెరుగుటకు అవకాశం కల్పించు నట్లు మన బ్రతుకు కాలాన్ని నిండారుగా దేవుని కొరకు జీవిస్తూ పండించుకుందాం, దేవుని మహిమ పరుద్దాం - ఆమెన్. (అట్లవును గాక).

'క్రైస్తవనాడు' పత్రిక కొరకు సంప్రదించండి:
ప్రతిరోజూ ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8 గం॥లోపు
సెల్: 9866113513

5

## ఆదికాండము

దేవుడు- గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమి మీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలమిచ్చు ఫలవృక్షములను భూమి మొలిపించుగాకని ఆజ్ఞయియ్యగా ఆ ప్రకారమాయెను... ఫలవృక్షముల ను మొలిపింపగా అది మంచిదైనట్టు దేవుడు చూచెను. అస్తమయమును ఉదయమును కలుగగా మూడవ దినమాయెను. ఆది 1:11, 12.

ఆంధ్రాలో అనేక ప్రాంతాలలో వాడుకగా అందరూ అనుకొనే మాటను మనం ఒకసారి ఆలోచిద్దాం. ఆమాట **"చెట్టు ముందా? విత్తనం ముందా?"** ఈ ప్రశ్నకు అధిక శాతం ప్రజలు జవాబు చెప్పలేరు. ఎందుకంటే జవాబు ఒక సమస్యలా కనిపిస్తుంది. సామాన్యుల నుండి మేథావుల వరకు ఎందరో పై ప్రశ్నకు జవాబు చెప్పలేరు. ఒకవేళ చెబుదామన్నా వారికే సంకోచం కలుగుతుంది. ప్రశ్న అలాంటిది మరి, ఆలోచించండి. మనమైనా చెప్పగల మా అని చూస్తే అది మనలో కొంద రికి అసాధ్యంగానే కనిపిస్తుంది. బైబిలును పరిపూర్ణంగా ధ్యానించు టకు ఇష్టపడువారు మాత్రం ఎటువంటి సంకోచం లేకుండా బైబిలునందున్న పైవచనం ధ్యానించి సుళువుగా గడ్డిని, విత్తనములిచ్చు చెట్లను ముందని చెప్పగలరు సుమా! ఇక్కడింకొక ప్రశ్న చదువరులకు రావచ్చును. **బైబిలునందున్నదే**

క్రైస్తవనాడు నుండి మరో మణిహారం....
విశ్వవ్యాప్త వార్తా సమాహారం....
ఆధ్యాత్మిక, సామాజిక, విజ్ఞాన, రాజకీయ, క్రీడా....
మరెన్నో సంగతులు....
అన్నింటికీ ఒకటే వేదిక!
ప్రసిద్ధిచెందిన బోధకులచే ఆధ్యాత్మిక వివరణలు... మీరూ పంపవచ్చు

* బూజు పట్టిన క్రైస్తవ సిద్ధాంతాలపై, సంఘాల పేరున ఏర్పరచుకున్న సిద్ధాంతాలపై...
* జ్ఞానులము, గొప్పవారమనుకునే తప్పుడు బోధకుల బోధనలపై బైబిలు ప్రామాణికంగా సంచలనాత్మక వివరాలు...

క్రైస్తవుల ఆధ్యాత్మిక మేలుల కోసం... ప్రత్యేకం....
చదవండి! ఆశ్చర్యపోండి!! ప్రశ్నించండి!!!

ఆశీర్వాదం మాసపత్రిక

అందరకూ చేరేటట్లు ప్రార్థించండి. మీ రచనలు, అభిప్రాయాలు పంపి సహకరించండి! అడ్వర్టయిజ్‌మెంట్లతో బలపరచండి.

అగాపే క్రైస్తవ వివాహవేదిక

రక్షణ, మారుమనస్సు పొందిన క్రైస్తవ విశ్వాసుల కొరకు స్థాపించబడిన క్రైస్తవ ఆధ్యాత్మిక వివాహవేదిక



సంప్రదించండి : పాస్టర్ వేల్పుల సత్యనారాయణ,
3ఎఫ్ఎ-223, ఆటోనగర్,
విశాఖపట్నం-12, బిహెచ్‌పివి పోస్ట్

వసతి

నెలసరి ఆదాయం వున్న ఒంటరి వృద్ధ క్రైస్తవులకు (పురుషులకు) వైద్యం తప్ప, 'పూర్తి సేవలతో భోజన వసతులు కేవలం నెలకు రూ. 2,400/- మాత్రమే!

వివరాలకు : సైమన్ డేనీ
సెల్ : 9247181897
(రాత్రి 8 నుండి 10 వరకు)

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.

# మినిస్ట్రీలు

ధారావాహికం-2

- ఎడిటర్

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

**✶ తమ ఆస్తియే ప్రాపకమని తమ ధన విస్తారతను బట్టి పొగడు కొనువారికి నేనేల భయపడవలెను**

సహకారమందించుట ప్రపంచంలో అనేక విధాలు. క్రైస్తవులలో సహకారమందించుట మాత్రం ఒకే విధం అని చెప్పవచ్చు. క్రీస్తును ప్రకటించుటకు ఆర్థిక బలవంతులైన క్రైస్తవులు క్రీస్తుసేవ కులైనవారికి పరిచర్య చేయుటకు సహకారమందిస్తుంటారు. అలా సహకారమందుకున్న ఒకప్పటి అతి సామాన్య క్రైస్తవులు అనతికాలంలోనే అతి బలవంతులుగా (ఆర్థికంగా) మారుతున్నారు. మరనేకులను శాసించే స్థాయికి ఎదిగి పోతున్నారు. వారి మొదటిస్థితి గుర్తు లేనట్లు ప్రవర్తించుట నేటిదినాలలో సర్వసాధారణంగా కనిపిస్తుందని వారి నెరిగిన వారు అంటుంటారు. వారలాగే జీవిస్తూ క్రీస్తు సారూప్యంగా మారకపోతే అటువంటి వారికి శ్రమలు తప్పవు. ఆయన వాక్యం చెప్పబడిన తరువాత తీర్పు తీర్చుటకు ఆయనెప్పుడు సిద్ధమే. వారి తప్పులను వాక్యం ప్రకారం చూపితే ఆ వాక్యమే వారికి తీర్పుతీరుస్తుంది. వారి శ్రమలకు కారణమౌతుంది. ఇది బైబిలు ప్రకటించిన నిజం, విధానం.

ప్రియులారా ఈ లోకంలో ఎవరికైనా సహకారమందించునప్పుడు ఏదైనా ఒక ఉద్దేశ్యంతో ఇస్తారు. అది నెరవేర్చుమంటారు. అందుకై వారి సహకారం వీరికి అందిస్తారు. అంతేగాని సహకారమందిస్తూ దీనితో <u>**మీరు మీ కుటుంబాలలో అందరికిని సొంతంగా ఇండ్లను, కార్లను, మరేయితర అలంకార ప్రాయ వస్తువులైనా కొనుక్కోమందురా? ఆలోచించండి. అలా ఎవ్వరును అనలేరు అనబోరు.**</u> ఒకరు తమ సహకారంతో (సహాయంతో) ఇంకొకరిని ధనవంతులుగా చేయుటకు ఇష్టపడుదురా? అలా మానవమాత్రులెవ్వరూ చేయుటకు ఇష్టపడువారుగా ఈలోకంలో జీవించుట బహు కష్టం సుమా!

నేటి దినాలలో అనేక క్రైస్తవ నాయకులు ఇతరుల సహకారంతో లోకంలో ఎలా జీవిస్తున్నారో నేను ప్రత్యేకంగా చెప్పకముందే మీరు చూసుంటారు. వారికి సహకారమందించు వారు చెప్పినట్లు వీరు చేస్తున్నారా అనేది ఆలోచించాలి. క్రీస్తును ప్రకటించుటకు మాత్రమే వారు సహకారమందిస్తున్నారని తెలియనిదెవ్వరికి? అలా సమకూడిన వనరులతో వారు క్రీస్తునెంత ప్రకటిస్తున్నారో మీకై మీరు ఆలోచించండి. <u>**అనవసరపు ఆర్భాటాలకు తావిస్తూ, వాటియందు ఆనందం పొందునట్లు అనేకులున్నారు.**</u> క్రీస్తుకెటువంటి ఆర్భాటము ఉన్నట్లు బైబిలునందు మనకెచ్చటను కానరాదు. ఆయనకు వాహనమే లేదు. ఒకసారి క్రీస్తు వాడిన వాహనమైన గాడిదపిల్లకూడా ఇతరులదే. ఈ లోక పరిభాషలో ఎరువు తెచ్చుకున్నదేయని బైబిలునందు వ్రాయబడింది, కాదనగలవారెవరు?

<u>**ప్రభువైన యేసుక్రీస్తు కేవలం మూడున్నర సంవత్సరాల కాలంలో చేసి ముగించిన సువార్త అప్పటినుండి ఇప్పటి వరకు ప్రపంచాన్ని కుదిపేస్తుంది. ఇది కాదనలేని చరిత్ర సత్యం.**</u>

ఆయన సువార్తనే వనిని ఎంతగా ప్రేమించి చేసారో మనకు తెలియ జేస్తుంది. ఇప్పటి దినాలలో నాయకులనే వారు క్రీస్తునెరిగి ఎన్ని సంవత్సరాలైంది. ఎంతకాలంనుండి సువార్త చేస్తున్నారు. వారి వలన సువార్త ఎంతవరకూ విస్తరించింది. అని ఆలోచిస్తే కొంతైనా పర్వాలేదు అనిపించుకున్నవారు కొందరే సుమా! వారిలో మనమున్నామా అని మినిస్ట్రీల అధిపతులు ఎవరికి వారే విమర్శించుకోవాలి. ఉదారంగా క్రీస్తు భక్తులు ఇచ్చు ధనాన్ని ఆయనకై సద్వినియోగం చేయాలి. సువార్తికులెందరో బీదలు, మధ్యతరగతి వారు గలరు. వారికి సరిపడా సహాయం వీరందిస్తే సువార్త ఎల్లలు లేకుండా ఎప్పుడో విస్తరించేది.

<u>**వీరికి వచ్చింది వచ్చినట్లే భూములపై, వాహనాలపై బంగ్లాలపై పెట్టుబడులుగా మారుతుందనేది జగమెరిగినదే!**</u>

క్రీస్తుకు జరుగు అన్యాయం ఇంతకంటే ఇంకేముంటుందని విశ్వాసుల అభిప్రాయం. సువార్త ప్రకటించుటకు సంస్థలుగా ఏర్పడ్డ వీరికి (మినిస్ట్రీలయజమానులకు) ఎకరాలకు ఎకరాల భూములెందుకు. కొన్న భూములు ఎన్నాళ్ళుగా నిరుపయోగంగా ఉన్నాయి. ఇంకెప్పుడు ఉపయోగిస్తారు. రేపటికా? అట్లనరాదు రేపేమి సంభవించునో నీకు తెలియదనిన క్రీస్తుమాట మరచారా? మరెందుకు అన్ని భూములు, తరువాత తరముల వారిని ఆస్తికి కర్తలుగా చేయుటకా? ఇవన్నియు విశ్వాసులనుకునే మాటలుగా వినికిడి. సొంతంగా వ్యాపారాలు చేసి ఆస్తులు కూర్చుకున్న వారిని తప్పుపట్టలేము.

**సువార్త కొరకు ఉదారంగా ఇవ్వబడిన ధనాన్ని భూములపై పెట్టుబడులు పెడుతూ బ్రతుకుటెంతవరకు న్యాయమని విశ్వాసుల అభిప్రాయం.**

వారికి భూమిపై మనందరమును పరదేశులము యాత్రికులమని చెప్పిన బైబిలు వచనం గుర్తులేదందుమా. మన జీవనం భూమిపై శాశ్వతం కాదని ఇక్కడివన్నీ ఇక్కడే విడిచిపెట్టాలని చెప్పిన బైబిలును గౌరవిస్తున్నారంటారా వీళ్ళు అనే ప్రశ్న విశ్వాసులలో ఎక్కువగా వినబడుతోంది. **భూమి యెహోవాదే** అని తెలియని క్రైస్తవులుండుటకు అవకాశంలేదు. సువార్త నిమిత్తము అవుసరార్థం తగినంత స్థితిగతులు కలిగివుండవచ్చును. కాని భూములపై పెట్టుబడితో ధనవృద్ధి చేయుటయే మన జీవన పరమార్థం అని తలచుట బైబిలు (యేసుక్రీస్తు)కు వ్యతిరేకం కాదనగల వారున్నారా? ఉంటే వారిలో సద్భక్తి ఉందంటారా? లేఖనం ఏమంటుందో చూడండి....

**✶ దేవుడు ఎట్లు తెలిసికొనును, మహోన్నతునికి తెలివియున్నదా అని వారనుకొందురు, ఇట్టివారు భక్తిహీనులు. వీరు ఎల్లప్పుడు నిశ్చింత గలవారై ధనవృద్ధి చేసికొందురు.**

అనేక క్రైస్తవనాయకులు విద్యాలయాలు, ఆస్పత్రులు ద్వారా దేవుని కార్యాలు చేస్తున్నారు. అలాంటివారిని వేళ్లమీద లెక్కించవచ్చు. మిగతా అనేకులు క్రీస్తు పేరు చెప్పి దోచుకుని కూర్చుకునేవారేనని క్రైస్తవ విశ్వాసులనేకులు అనుకుంటున్నారు. అలాంటి వారికి క్రీస్తు బోధలు చేయుటకు అర్హత ఎక్కడిదని నిజ క్రైస్తవులు ప్రశ్నిస్తున్నారు. వారు చెబుదురే గానీ చేయరని చెప్పిన క్రీస్తుమాట అలాంటి వారిలో నెరవేరుతుందని అనేక క్రైస్తవులు కథలుగా చెప్పుకుంటున్నారు. వారిని అందరూ ప్రశ్నించక మునుపే వారి బ్రతుకులను యేసుక్రీస్తు బోధనలకు అనుకూలంగా మార్చుకోవాలనేది అనేక విశ్వాసుల అభిప్రాయం.

ప్రియులారా! వ్రాయబడుతున్న కథనాలు మనం క్రీస్తుకొరకు బ్రతుకునట్లు మారుమనసు పొందుటకే సుమా! ఆస్తులు కూర్చుటను తప్పుపట్టుట లేదు. తగినంత ఉండుట ఆమోద యోగ్యమే! సేవకు అవసరం కూడా. **ఆస్తులు కూర్చుటయే పరమావధిగా ఉండరాదనే మా భావన.**

దేశాభివృద్ధికి దోహదపడే విధంగా యేసుక్రీస్తు సేవకొరకు వారికి ఉదారంగా ఇవ్వబడిన ధనాన్ని పెట్టుబడి పెట్టాలి. <u>**క్రైస్తవులంటే దేశాభివృద్ధిలో భాగస్వాములని, ప్రేమ, దయ, క్షమాగుణం కలవారని అందరికీ తెలియునట్లు జీవించాలి. మనం నడిచి వెళ్తుంటే మనలో దైవతత్వాన్ని చూడగలగాలి. మన గూర్చి ఇంకొకరు సాక్ష్యం చెప్పువారిగా జీవించాలి. అపుడే కదా క్రీస్తుకు మన వలన దూషణలుండవు.**</u> యేసుక్రీస్తు జీవితంలో మనందరము ఏకమైయుండులాగున చేసిన ప్రార్థనకు విలువిచ్చువారమవుతాం. ఒకరికొకరు సాయపడుతూ దేశం సర్వతోముఖాభివృద్ధిలో పాలివారమగుటకు ఇకనుండైనా ఇష్టపడదాం!

సంచలనాత్మక వివరణలు బైబిలు ప్రామాణికంగా వ్రాయబడుతున్నాయి. మునుపటి సంచికలో వ్రాసిన వాటిని చదివి అభినందిస్తున్న వారందరని బట్టి దేవునికి స్తోత్రము.

<u>**క్రైస్తవులకు బైబిలే ప్రామాణికం**</u>

-వై.కె. రాజు

గమనిక : ✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

### మరికొన్ని మినిస్ట్రీలు - అధిపతులుగా పరిగణింపబడుతున్న వారి వివరాలు

*హార్వెస్ట్ మినిస్ట్రీస్- ప్రసన్నకుమార్ (విశాఖ- అనకాపల్లి)*
*గ్రేస్‌బాప్టిస్ట్ టెంపుల్/డా॥జోసెఫ్స్ స్కూల్: పాల్‌విక్టర్ (విశాఖ)*
*ఇన్ జీసస్ నేమ్ : సంగీతరావు (విశాఖ వరకు)*
*ది ఎవర్ లాస్టింగ్ గాస్పల్ మినిస్ట్రీస్ - రాబర్ట్ బడే (విశాఖ)*
*జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్ - యు.జెడ్. ప్రభాకర్ (విశాఖ)*
*క్రీస్తుసంఘం (సత్యవాణి) - జాషువా గూటం (కాకినాడ)*
*క్రీస్తుసంఘం పేరున సేవ .... నెహెమ్యా గూటం (కాకినాడ), బొంతు ధనరాజ్ (అమలాపురం), పాల్‌రాజ్ (చీపురుపల్లి), ఆర్.సి.హెచ్. సద్గుణరావు (శ్రీకాకుళం)*
*యుసిఐఎం - జీవన్‌రాయ్ (కొండల అగ్రహారం)*

**అనకాపల్లిలో ప్రముఖుడనంటాడు...**
**విశాఖలో వున్నానంటాడు...**
**కశింకోట మాదంటాడు...**
**ఎక్కడైనా... ఎప్పుడైనా 'ఎ టు జెడ్' నేనంటాడు...**

-ప్రముఖ క్రైస్తవులనేకుల ఉద్దేశ్యం ఇలా ఉంటుంది.

<u>**....మరి దేవుని ఉద్ధేశ్యం ఎలావుందో తెలుసుకోండి...!**</u>

**సంచలనాత్మక వార్తాకదంబం.... రాబోయే క్రైస్తవనాడులలో....**


**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**ప్రత్యేకతలు**

- బైబిలునందు మీకు గల సందేహాలకు జ్ఞానులచే సమాధానాలు
- ఆసక్తిగల వారికి పత్రిక డిస్ట్రిబ్యూషన్ ఇచ్చి సహకరించుట.
- మీ ప్రాంతాల సామాజిక వార్తలను పంపితే ప్రచురించుట.
- మీ వివాహ ప్రకటనలు ఉచితంగా ప్రకటించుట.
- మీ ప్రాంతాలలో గల క్రైస్తవుల సమస్యలు తెలియజేస్తే స్పందించుట
- సంఘాలలో జరిగే కార్యక్రమ వివరాలు ప్రకటించుట
- క్రైస్తవ ఆధ్యాత్మిక సందేశాలు ప్రచురించుట

**ఆఫీస్ :** 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గ గుడి వెనుక, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040, సెల్ : 9849134647, 9393121588, 9866113513

RNI APTEL/2006/17980





పాస్టర్ జోసెఫ్ రామారావు
ప్రతిష్టిత తేదీ : 5-1-2007
స్థలం : అన్నంరాజుపేట, విజయనగరం జిల్లా



పాస్టర్ తిమోతి
ప్రతిష్టిత తేదీ : 12-01-2007
స్థలం : వాకపాడు, యలమంచిలి

# బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ ఆధ్వర్యంలో యు.పి.ఎఫ్. విశాఖ వారి దేవుని కార్యాలు వచ్చి చూడుడి



బిషప్ డా॥కె.జాన్‌పీటర్ స్థాపించిన యుపిఎఫ్ కార్యాలు చూస్తే ఆయన వ్యక్తా లేక దేవుని శక్తా అనిపించకమానదు. ముందుగా బలమైన దేవుని వాక్యం చెపుతూ ఒకప్రక్క ప్రార్థనామందిరాల నిర్మాణం, మరోప్రక్క విద్యార్థుల భవిష్యత్తుకు చక్కని పునాదివేయుట, ఇంకొక ప్రక్క వ్యాధులతో బాధపడు వారికి వైద్యసదుపాయాలు కల్పించుట, ఆపైన శ్రమలలో వున్న ఆపన్నులకు నేనున్నానని ఆదుకుని జీవితంలో నిలబెట్టుట ఇవి మన కన్నులకు ఆశ్చర్యం కాదంటారా! బైబిలునందు యేసుక్రీస్తు చేసినట్లు వ్రాయబడిన కార్యాలు విశాఖలో ఒక సామాన్యునిగా ఉంటూ అసామాన్య కార్యాలను చేస్తున్న బిషప్ డా॥కె.జాన్‌పీటర్‌ను గూర్చి ఆంధ్రాలో అనేక ప్రాంతాల క్రైస్తవ నాయకుల, కాపరుల, విశ్వాసుల నోట ఒకేమాట "ఆయన వ్యక్తా? లేక దేవుని శక్తా? అని అంటూ ఆయన గూర్చి మాట్లాడువారికి మేమిచ్చే సమాధానం 'వచ్చిచూడుడి' అని చెప్తున్నామంటున్నారు.

2007లో యుపిఎఫ్ వారి
క్రీస్తురక్షణ సువార్త
కూటముల....

యుపిఎఫ్ వారు
పేద విద్యార్థులకు, వృద్ధులకు,
రోగులకు చేస్తున్న పరిచర్యల...

సేవకులకు ప్రభువు
చేసిన మేలుల...

వివరాలు వచ్చే సంచికల్లో....



Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, E-mail: y_kanakaraju@yahoo.co.in., Printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20